## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల బుధవారం 14 ఆగస్టు 2024 పేజీలు : 4 వెల : 2.00


## ఏటీఎం కార్డులా కొత్త రేషన్ కార్డు




హైదరాబాద్ **మన వార్త** రేషన్ కార్డుల రూపురేఖలు మారనున్నాయి. ఉన్నతస్థాయిలో ఈ మేరకు చర్చిస్తున్నట్టు సమాచారం. రేషన్ కార్డుల స్థానంలో స్వైప్ కార్డులను తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఏటీఎం కార్డులా కొత్త రేషన్ కార్డులు రూపురేఖలు మారనున్నాయి. ఏటీఎం కార్డు పెట్టి డబ్బులు తీసుకున్నంత ఈజీగా రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించనున్నారు. ఇప్పటికే ఈ విధానం హర్యానా, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో అమల్లో ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న తీరును రాష్ట్ర ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది. హర్యానలో ఏటీఎం కార్డు తరహాలో డిజిటల్ రేషన్ కార్డు విధానం విజయవంతగా అమలవుతోంది. ఉత్తర ప్రదేశ్లో బార్ కోడ్ తరహాలో రేషన్ కార్డుల విధానం నడుస్తున్నది. ఒడిశా రాష్ట్రంలో కూడా ఏటీఎం తరహాలో రేషన్ కార్డులను తీసుకురాబోతుంది. గ్రెయిన్ ఏటీఎంల పేరుతో ఒడిశాలో ఈ తరహా కొత్త రేషన్ కార్డులను లబ్దిదారులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇప్పటికే మన రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం లక్షలాదిమంది లబ్దిదారులు ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రేషన్ కార్డు, హెల్త్ కార్డుల జారీ కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల క్యాబినెట్ సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో స్వైప్ కార్డుల తరహాలో రేషన్ కార్డు రూపకల్పనకు, చిప్తో అనుసంధానించే ప్రక్రియకు సంబంధించి నిపుణులతో క్యాబినెట్ సబ్ కమిటీ ఇప్పటికే చర్చించింది. అలాగే స్వైప్ కార్డుల విధానం అమలపై సాధ్యాసాధ్యాలపై చర్చించింది. కొత్త రేషన్ కార్డును స్వైప్ చేయడానికి చిప్ యాక్టివేట్ అయ్యేలా కార్డును డిజైన్ చేయానున్నారు. చిప్ యాక్టివేట్ అయిన క్షణాల్లోనే రేషన్ కార్డు లబ్దిదారుడి వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు.. పూర్తి సమాచారం మానిటర్లో డిస్ప్లే అవుతుంది. ఈ విధానం అమల్లోకి వస్తే రేషన్ వ్యవస్థలో మోసాలను అరికట్టవచ్చని ప్రభుత్వం ఆశిస్తున్నది.

## రాత్రి వేళలో ద్విచక్ర వాహనాల రాకపోకలపై
## టీటీడీ అధికారులు ఆంక్షలు...



**మన వార్త** మరోసారి తిరుమల ఘాట్ రోడ్డులో ఆంక్షలు మొదలయ్యాయి. రాత్రి వేళలో ద్విచక్ర వాహనాల రాకపోకలపై టీటీడీ అధికారులు ఆంక్షలు అమల్లోకి తీసుకువచ్చారు. దీనికి కారణం మళ్లీ చిరుత కనిపించడమే. గత రెండు నెలల నుంచి తిరుమలలో చిరుతలు తిరుగుతూ కలకలం రేపిన సంఘటనలు చాలానే చూసాము. అయితే జంతువులు బ్రీడింగ్ సమయం కావడంతో.. తరచూ నడక మార్గాన్ని., అలాగే మొదటి ఘాట్ రోడ్డు దాటుతూ భక్తుల్లో చిరుతలు భయాన్ని కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎలాంటి అనుకోని సంఘటనలు జరగకుండా టీటీడీ అధికారులు, అలాగే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు ఉన్న ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మాత్రమే రెండు ఘాట్ రోడ్డులలో ద్విచక్ర వాహనాలకు అనుమతి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం నేటి నుంచే అంటే ఆగస్టు 12 సోమవారం నుండి అమల్లోకి రాబోతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నిర్ణయం సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుందని తెలిపారు. మామూలుగా తెల్లవారుజామున నాలుగు గంటల సమయం నుండి రాత్రి పది గంటల వరకు ద్విచక్ర వాహన రాగబోకులకు అనుమతి ఉండగా.. ఇప్పుడు ఆ సమయాన్ని కాస్త టీటీడీ తెలిపింది. ఆదివారం నాడు రాత్రి 9 గంటల సమయంలో 54వ క్రాస్ వద్ద చిరుత కనిపించడంతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలుస్తోంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA


epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యాటక క్షేత్రాల పరిశీలన



మన వార్త పర్యాటక రంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలవడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని, అందు కోసం ఎన్ని నిధులైనా కేటాయిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో సోమవారం వారు పర్యటించారు. ఖమ్మం ఖిల్లాపైకి ఎక్కి పురాతన కట్టడాలను తిలకించారు. అంతకుముందు నేలకొండపల్లి బౌద్ధస్థూపం, భక్తరామదాసు నివాసంతో పాటు ఉమ్మడి జిల్లాలో పలు పర్యాటక ప్రదేశాలను పరిశీలించారు. భద్రాద్రి జిల్లా పాల్వంచలో ఉన్న కిన్నెరసాని జలాశయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భట్టి సహా మంత్రులు మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఖమ్మం ఖిల్లాతో పాటు పురాతన బౌద్ధస్థూపం, భక్తరామదాసు నివాసం, పాలేరు నుంచి భద్రాచలం వరకు ఎన్నో పర్యాటక ప్రదేశాలున్నాయని, వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. ఖమ్మం ఖిల్లాపై రోప్‌వే నిర్మించేందుకు రూ. 30కోట్లు కేటాయిస్తామన్నారు. నేలకొండపల్లి బౌద్ధస్థూపం వద్ద దాని చరిత్రను చాటిచెప్పేలా వసతులు, నిర్మాణాలు చేపడతామన్నారు. హాలెండ్ తరహాలో కిన్నెరసాని ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలి
### కేంద్ర పంచాయతీరాజ్ శాఖ నుంచి రాష్ట్రానికి లేఖ



**మన వార్త** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం గత నెలలోనే కసరత్తు చేసినా ఆశించిన మేరకు పురోగతి లేకపోవడంతో అనిశ్చితి నెలకొన్నది. ఇదే సమయంలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ నుంచి రాష్ట్రానికి లేఖ వచ్చింది. వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్న టైంలో ఈ లేఖ రావడం గమనార్హం. రాష్ట్రంలో స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తున్నందున కేంద్రం నుంచి నిధులు విడుదల కావాలంటే ఎన్నికైన స్థానిక పాలనా వ్యవస్థ అనివార్యం కావడంతో ఈ లేఖ రాసినట్లు రాష్ట్ర అధికారులు భావిస్తున్నారు. అయిదే విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెండు రోజుల్లో రాష్ట్రానికి రానున్నారు. పంద్రాగస్టు తర్వాత దీనిపై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నది. ఒకేసారి నిర్వహించాలని సర్కారు భావన... తొలుత రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలతో పాటు ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకూ ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని భావిం చింది. కానీ సుప్రీంకోర్టు ఆదేశాలతో బీసీ రిజర్వేషన్లు ఖరారు కావాల్సి ఉన్నది. ఇందు కోసం కసరత్తు మొదలైనా కేంద్ర ఎన్నికల సంఘం నుంచి పోలింగ్ బూత్‌లవారీగా ఓటర్ల జాబితా రాకపోవడంతో ఆ ప్రక్రియ అర్ధాంతరంగా ఆగిపోయింది. మరోవైపు కులగణన చేపట్టిన తర్వాత బీసీల జనాభా పై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నా ఆ ప్రాసెస్‌కు సమయం పట్టొచ్చన్న భావనతో ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకోవాలని రాష్ట్ర సర్కారు భావించింది. రైతు రుణమాఫీని పంద్రాగస్టులోపే పూర్తి చేస్తామంటూ సీఎం గతంలోనే స్పష్టం చేశారు. ఇప్పటికే రెండు విడతల్లో రూ. లక్షన్నర వరకు రుణం ఉన్న రైతులకు ప్రభుత్వం మాఫీ చేసింది. తుది విడత రుణమాఫీ కోసం కసరత్తు జరుగుతున్నది. ఫైనల్ ఫేజ్ కంప్లీట్ అయితే రైతుల్లో భారీ స్థాయిలో ఉపశమనం కలుగుతుందని, వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పొలిటికల్‌గా ప్రయోజనం ఉంటుందని కాంగ్రెస్ నేతల భావన. రాష్ట్రంలో మొత్తం పంచాయతీలెన్నీ! రాష్ట్రంలో ప్రస్తుతం 12,751 గ్రామ పంచాయతీలు (కొత్తగా ఏర్పాటు చేసినవి కలిపితే మొత్తం 12,772) ఉన్నాయి. స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించింది. అక్టోబర్ తర్వాత.. పంచాయతీ ఎన్నికలు తొందరగా నిర్వహించాలని కేంద్రం సూచిస్తూ ఉంటే... అక్టోబర్ తర్వాత నిర్వహిస్తే బాగుంటుందనే అభిప్రాయం కాంగ్రెస్ నేతల నుంచి వ్యక్తమవుతున్నది. బీసీ రిజర్వేషన్ల ఖరారుపై ఆధారపడి ఎన్నికల తేదీలు ఫిక్స్ కావాల్సి ఉంటుంది. బీసీ జనాభా దామాషా మేరకు రిజర్వేషన్ల ఖరారు చేయాల్సి ఉన్నందున క్షేత్రస్థాయి అధ్యయనం, ప్రజాభిప్రాయ సేకరణ జరగాల్సి ఉన్నది. మొత్తం రిజర్వేషన్లు 50% మించొద్దని సుప్రీంకోర్టు గతంలోనే స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా జనాభా దామాషా ప్రకారం పోగా మిగిలింది బీసీలకు కేటాయించాల్సి ఉంటుంది. రిజర్వేషన్ ఖరారులో ఏ మాత్రం తేడాలొచ్చినా అది కోర్టుకు చేరి మొత్తం ఎలక్షన్ పైనే ప్రభావం చూపుతుందన్నది ప్రభుత్వ ఆందోళన. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34% నుంచి 23 శాతానికి తగ్గించి 2019లో స్థానిక ఎన్నికలను నిర్వహించడంతో పలువురు కోర్టుకు వెళ్లారు.

## పదేళ్లలో కరీంనగర్ సిటీని
### అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం




**మన వార్త** పదేళ్లలో కరీంనగర్ సిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం 6వ డివిజన్ కాపువాడలో రూ. 27లక్షల ఎల్ఆర్ఎస్ నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డు, ఎస్‌డబ్ల్యూజీ డ్రైనేజీ నిర్మాణ పనులకు మేయర్ సునీల్ రావుతో కలిసి గంగుల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీలోని ప్రతీ డివిజన్‌కు భారీగా నిధులు కేటాయించి సమస్యలన్నింటినీ పరిష్కరించామని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో సిటీలో అభివృద్ధి పనుల జాతర జరిగిందన్నారు. సిటీని రాష్ట్రంలోనే అద్భుతంగా తీర్చిదిద్దామన్నారు. పార్కులు, కేబుల్ బ్రిడ్జిని నిర్మించామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కోల మాలతి, నాంపల్లి శ్రీనివాస్, పద్మ, లీడర్లు సంపత్ రెడ్డి, కృష్ణ, ఇన్‌చార్జి కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ సభ కు తరలిన ఎమ్మార్పీయస్



**జహీరాబాద్, ఆగస్టు 13 (మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెలువడిన అనంతరం మొదటి సారి తెలంగాణకు వస్తున్న మందకృష్ణ మాదిగ కు స్వాగతం పలికేందుకు ఎంఎస్పీ నాయకులు హైదారాబాద్ తరలి వెళ్లారు. జహీరాబాద్ నియోజకవర్గం నుండి ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ అధ్యక్షతన చింతల్ఘట్ చౌరస్తా బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి హైదరాబాద్ లో జరిగే విజయోత్సవ ర్యాలీకి బయలుదేరారు. ఎమ్మార్పీయస్, ఎంఎస్పి నాయకులు ఉల్లాస్, జైరాజ్, రవి, మైకల్, నర్సిములు, ప్రణయ్, పద్మారావు, సునీల్, ఎల్ మధు, సందేశ్, శాంసన్, నగేష్,టింకు, లాజర్, డ్యాని, శ్రీకాంత్, సుకుమార్, కిట్టు, అజయ్, జనార్దన్, శ్రీను, మాణిక్యం, రాంచందర్, రాజు, పవన్, దిలీప్, రాము, అనిల్, సునీల్ మాదిగ తదితరులు సభకు వెళ్లిన వారిలో ఉన్నారు.

## కిన్నెరసానిని పర్యాటక కేంద్రంగా మారుస్తాం



**-ఉమ్మడి ఖమ్మంజిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 13( మన వార్తా ప్రతినిధి )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ వద్ద చుట్టూ పచ్చని చెట్లు మధ్యలో విశాలమైన నీటి వనరు కలిగి ఉన్న కిన్నెరసాని ప్రాజెక్టును కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి , మరియు జిల్లా ఎంఎల్ఏ లు, కలెక్టర్, ఎస్పీ, జిల్లా ఉన్నత అధికారులతో కలిసి సోమవారం సందర్శించడం జరిగింది.కిన్నెరసాని ప్రాంతంను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం కోసం ప్రణాళికలు రచించాలని ఇరిగేషన్, ఫారెస్ట్, విద్యుత్తు, పర్యాటక శాఖల అధికారులతో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు సమీక్ష చేయడం జరిగింది.పర్యాటక పటంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాను అద్భుతంగా తీర్చిదిద్దుతాం అని మంత్రులు తెలిపారు.

## హెూంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సహాయం




**మంచిర్యాల్ ఆగస్ట్ 13 ( మన వార్త ప్రతినిధి)** పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియా కు చెందిన రంజాన్ హెూంగార్డు సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రాజశేఖర్ మంగళవారం పోలీస్ సిబ్బంది రంజాన్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. తోటి హెూంగార్డులు సేకరించిన 12,500 రూపాయలను అందజేశారు. దీనితోపాటు నెలకు సరిపడా నిత్యవసర సరుకులను ఇచ్చారు. కష్టకాలంలో ఉన్న మృతుని కుటుంబానికి అండగా నిలిచిన హెూంగార్డుల సహాయం మరువలేదని ఎస్ఐ తెలిపారు. రంజాన్ కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెూంగార్డులు పాల్గొన్నారు.

## కుల గణనతోనే బీసీల సమస్యలకు పరిష్కారం...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 13 (మనం వార్త ప్రతినిధి)**
దేశంలో ఆర్థిక అసమానతలు పోవాలన్న, అట్టడుగు వర్గాల జీవితాలను అభివృద్ధి మార్గంలోకి తేవాలన్న దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించడం ఒక్కటే మార్గమని బీసీ సంఘాల నాయకులు అన్నారు మంగళవారం నాడు స్థానిక ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్లో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ముందు జూలూరు గౌరీ శంకర్ రచించిన మా వాటా మాకే అనే పుస్తకాన్ని లిజాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో లిమాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మరియు ఆర్. జె. సి కృష్ణ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి, లిక్కి కృష్ణారావులిలు బీసీ మేధావులతో కలిసి పుస్తకనీ ఆవిష్కరణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల ముందే బిసి జనగణనలో కులాలు వారిగా లెక్కలు తీసి ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లోకి పోవాలని దాని ద్వారా మాత్రమే బీసీ నాయకత్వానికి న్యాయం జరుగుతుందని వారు తెలిపారు.గత పార్టీలు ఉన్న రిజర్వేషన్లు తగ్గించి బీసీలపై వివక్ష చూపించాయని అదే మార్గంలో కాంగ్రెస్ పార్టీ కూడా ముందుకు పోతే నష్టం తప్పదని వారు తెలిపారు. త్వరలో చేపట్టబోయే నామినేటెడ్ పదవులలో బీసీలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

## రాజన్న సన్నిధిలో రాష్ట్ర రైస్ మిల్ అధ్యక్షులు పాడి గణపతి రెడ్డి



**వేములవాడ ఆగస్టు 13 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని రాష్ట్ర రైస్ మిల్ అధ్యక్షులు పాడి గణపతి రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన గణపతి రెడ్డిని రైస్ మిల్లర్స్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కోడెమొక్కు చెల్లించుకున్నారు. అర్చకులు నాగిరెడ్డి మండపంలో వేదొక్త ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రం కప్పి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఎర్ర శ్రీనివాస్, తాటికొండ పవన్ కుమార్,పబ్బ నాగరాజు, చేపూరి శ్రీనివాస్, చికోటి అశోక్, మొకిలే శ్రీనివాస్, సురేష్, శ్రీధర్, రామచంద్రం,గారిపెల్లి ప్రభాకర్, బండ శ్రీనివాస్, ఎర్ర మణికంఠ, ప్రశాంత్ రెడ్డి, నాగునూరి సాయి,చేపూరి మధు, బంధం వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## వికలాంగుడు ఓదెల నరేష్ సేవా కార్యక్రమాలు



**వేములవాడ ఆగస్టు 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** ఓదెల్ నరేష్ చాలా నిరుపేద కుటుంబం ఇప్పటికీ ఇల్లు లేదు 10 సంవత్సరముల నుండి వేములవాడ పట్టణంలో ఒక అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు వికలాంగుడు ఓదెల నరేష్ వారి తల్లిదండ్రులు వృద్ధులు పనిచేయని స్థితిలో ఉన్నారు . కరోనా కష్టకాలంలో వికలాంగుడు ఓదెల నరేష్ వారి కుటుంబం అప్పుడు రోడ్డు పాలు అయింది అయినా ఏమాత్రం అధ్యైర్య పడకుండా తాను కష్టపడి సంపాదించిన దాంట్లో సగభాగం వృద్ధులకు వికలాంగులకు మతిస్థిమితం లేని వాళ్లకు కాళ్లు లేని వాళ్లకు చేతులు లేని వాళ్లకు ఇలా 2016 నుండి పాలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. వికలాంగుడు నరేష్ డిగ్రీ ఐటిఐ చదువుకున్నాడు ఇప్పటికీ అనేక రకాల పోటీ పరీక్షలు రాసిన ఏమాత్రం విజయం దక్కలేదని కన్నీరు మున్నీరయ్యాడు వికలాంగుడు ఓదెల నరేష్ చాలామందికి ఎక్కడ కన బడితే అక్కడ ఏమాత్రం ఆలోచించకుండా ఏమాత్రం లొంగిపోకుండా తన ఆకలి తీర్చాడు . ఈరోజు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో బెజ్జంకి గ్రామానికి చెందిన ప్రకాష్ రెండు కాళ్లు లేక పాకుకుంటూ పోతూ ఆకలితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వికలాంగుడు ఓదెల నరేష్ వెంటనే తన ఆకలి తీర్చిన మరో వికలాంగుడు ఓదెల నరేష్ ఈ వికలాంగుడిని వేములవాడ రాజన్న ఆలయ ఈవో గుర్తించి ఉద్యోగ సంకల్పించాలని వికలాంగుడు ఓదెల నరేష్ కోరుతున్నాడు

## సింగరేణి గ్రూప్ చర్చ్ 36వ కౌన్సిల్ త్రైవార్షిక సమావేశాలకు

## ముఖ్యఅతిథిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 13( మన వార్త ప్రతినిధి )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణి గ్రూపు చర్చి 36వ కౌన్సిల్ త్రైవార్షిక సమావేశలకు ముఖ్య అతిథిగా స్థానిక కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ నా గెలుపులో భాగస్వామ్యం అయిన క్రైస్తవ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశాలకు అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పాల్గొన్నారు వారితో పాటు ఈ కార్యక్రమంలో సిపిఐ వార్డు కౌన్సిలర్స్,కంచర్ల జమాలయ్య యూసఫ్,విజయ్,మాచర్ల శ్రీనివాస్,బోయిన విజయ్,చారి సిపిఐ నాయకులు తోట రాజు, కొచ్చర్ల జోసఫ్,ఉన్నారు

## ఉప్పల్ నల్ల చెరువులో కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు

- **చెరువు పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళిక...**
- **చెరువులోని కబ్జాలను పూర్తిగా తొలగిస్తాం...**
- **హైడ్రా కమిషనర్ రంగనాథ్...**



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, ఆగస్టు 14, (మనవార్త)**
ఉప్పల్ నల్లచెరువులో కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. చెరువు పర్యవేక్షణకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించటుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం కమిషనర్ రంగనాథ్ ను కలసి ఉప్పల్ నల్ల చెరువులో జరుగుతున్న కబ్జాల గురించి వివరించిన విషయం తెలిసిందే. దీంతో రంగనాథ్ మంగళవారం ఉప్పల్లోని ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న, పరమేశ్వర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తో కలిసి నల్లచెరువును పరిశీలించారు.నల్ల చెరువులో కబ్జాలను, ఆక్రమణలు పూర్తిగా తొలగించడంతో పాటు చెరువు పరిరక్షణ కోసం హైడ్రా పనిచేస్తుందని ఈ సందర్భంగా రంగనాథ్ తెలిపారు. చెరువులను, నాలాలను, ఇతర ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కబ్జాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమం లో ఉప్పల్ తహసీల్దార్ వాణి రెడ్డి, డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు,ఈఈ నాగేందర్, ఇరిగేషన్ ఏఈ పృథ్వి,బాకారం లక్ష్మణ్,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, తెల్కల మోహన్ రెడ్డి,పాశికంటి నాగరాజ్,దేవి రెడ్డి, కంది శ్రవణ్ రెడ్డి,ఆకారపు అరుణ్,లూకాస్ సల్ల ప్రభాకర్ రెడ్డి,విట్టల్ నాయక్,సీ డి వెంకట్,బాకారం అరుణ్ ,బజారు నవీన్ గౌడ్,ప్రశాంత్, చిన్నా,రంగుల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి..



**ఘనంగా పట్టణ సమాఖ్య సమావేశం..**
**జమ్మికుంట, ఆగస్టు 13( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని జీవనజ్యోతి పట్టణ సమాఖ్య సర్వసభ్య సమావేశం మంగళవారం పట్టణ సమాఖ్య అధ్యక్షులు రాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా డిఎంసి శ్రీవాణి, ఇంచార్జ్ టిఎంసి మానస, మల్లీశ్వరిలు హాజరైయ్యారు. ముందగా జీవితాన గెలుపుందిన ప్రార్ధన ఆలకించారు. ఈ సందర్భంగా చైర్మెన్ రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ అయాజ్ లు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న 748 సంఘ సభ్యులు ఆక్టివ్ గా తడి, పొడి చెత్తను వేరు చేయాలని, సంఘాలలో ఉన్న ఆర్పీలు తమ సభ్యులతో సమన్వయం అవుతూ డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు ప్రభలకుండ చూడాలని అన్నారు. మహిళా శక్తి కింద కేటాయించిన మహిళలను గుర్తించి వారిని ఆర్థికంగా ఎదగాలని కొంతమందిని గుర్తించారని, అదేవిధంగా మిగతా సభ్యులు కూడా ఆర్థికంగా బ్యాంకు నుండి తీసుకున్న రుణాలతో కొంత మొత్తం ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగించాలని సూచించారు.ఈ సందర్భంగా డిఎంసి శ్రీవాణి, ఏడిఎంసి లు మాట్లాడుతూ మహిళ శక్తి కింద కేటాయించిన వెజ్ %డ% ఫ్రూట్, బేకరీ, డైరీ ప్రొడక్ట్స్, మైక్ సెట్, టెంట్ హౌస్, ఫాన్సీ స్టోర్, కిరాణం, సారీ రోలింగ్, ఫుడ్ ట్రక్స్, సంఘాల ప్రొడక్ట్స్ కింద 51 మందిని కేటాయించి వారిని ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం తోడ్పడుతున్నట్లు తెలిపారు. పట్టణ అధ్యక్షురాలు రాణి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలో అభ్యున్నతికి తమ వంతు పాత్ర ఉండడం చాల సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గాజుల భాస్కర్, సీఎల్ ఆర్పీలు, ఆర్పీలు, ఒబిలు పలువురు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## మనువాద కుట్రలో భాగమే ఎస్సి వర్గీకరణ భారత్ బందుకు కలిసి రావాలి



**జహీరాబాద్, ఆగస్టు 13 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** మనువాద భావాల కుట్రలో భాగంగానే ఎస్సి వర్గీకరణకు పూనుకున్నారని మాల మహానాడు జహీరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి దీపక్ ఆకాశ్ ఆరోపించారు. ఎస్సి ఐక్యత తో మనువాద దోపిడీ రాజ్యాధికారానికి ప్రమాదం ఉంటుందనే భయంతో, కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణకు నాంది పలికిందనీ దీపక్ ఆకాశ్ మీడియాతో మాట్లాడుతూ విమర్శించారు. విభజించి పాలించు అనే ఆంగ్లేయ అదుగుజాడలు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందని ఆకాశ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ బహుజన సంఘాలు ఈ నెల 21న భారత్ బంద్ కు పిలుపునివ్వడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా జహీరాబాద్ బందుకు, మాల అనుబంధ, ఉపకులాలు, బహుజన సంఘాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. భీమ్ సేన, ట్రైబల్ ఆర్మీ చీఫ్, తదితర వర్గీకరణ వ్యతిరేక సంఘాలు బంధుకు మద్దతు పలుకుతున్నట్లు తెలిపారు.


# హామీలు అమలు కాలేదు....




**– సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటస్వామి**

**జమ్మికుంట, ఆగస్టు 13( మన వార్త ప్రతినిధి):**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలల అవుతున్నా ఇంకా పాలనపై పట్టు సాధించలేదని సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పేర్కొన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోనిసీపీఐ మండల కార్యదర్శి గజ్జి ఐలయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టిడిపి కాంగ్రెస్ కు చెందిన ఎమ్మెల్యేలను కెసిఆర్ తమ పార్టీలో చేర్చుకున్న మాదిరిగానే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గులాబీ పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నదని విమర్శించారు. ప్రజా తీర్పును పక్కనపెట్టి ఎమ్మెల్యేల చేరికల పట్ల రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టడం సరికాదని పేర్కొన్నారు.రాష్ట్రంలో పరిపాలనలో ఎలాంటి మార్పు లేదని ఆరోపించారు. నాయకుల జెండాలు కండువాలు మారాయి తప్ప మరి ఏమి మార్పు కనిపించడం లేదని తెలిపారు. గత ప్రభుత్వ ఆర్థిక అవినీతి చర్యలపై ఎంక్వయిరీ చేయడం లేదని చెప్పారు. ప్రజలకు కావలసిన మౌలిక వసతుల పైన దృష్టి సారించడం లేదని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం పైన సరైన కసరత్తును ప్రారంభించడం లేదని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు.ఈ నెల20వ తేదీన జిల్లా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ కౌన్సిల్ సమావేశం హుజురాబాద్ లో నిర్వహిస్తున్నం ఈ సమావేశాలకు రాష్ట్ర పార్టీ నాయకులు కూణం సాంబశివరావు, అదేవిధంగా జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి హాజరవుతున్నారని చెప్పారు.జిల్లా వ్యాప్తంగా జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అనేక అంశాలు గత ప్రభుత్వం ఇచ్చినటువంటి ఈ ప్రభుత్వం రెట్టింపుగా ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడం కోసం ఒక కార్యచరణ రూపొందించి భవిష్యత్తు ఉద్యమాల వైపు ప్రజల పక్షాన ఉంటామని తెలిపారు.

## నేడు జమ్మికుంట పట్టణం బంద్...



**జమ్మికుంట, ఆగస్టు 13( మన వార్త ప్రతినిధి):** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా జమ్మికుంట పట్టణంలో బంద్ నిర్వహిస్తున్నట్లు హిందూ ఐక్యవేదిక ఒక ప్రకటనలో తెలిపింది.దునికి జమ్మికుంట పట్టణంలోని కిరాణం వర్తక వ్యాపార సంస్థలు బందు పాటించవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ బంద్ కు ప్రజలు వ్యాపారు సహకరించాలని కోరారు.

## వేములవాడ రాజన్న 33 రోజుల హుండీ ఆదాయం..



**వేములవాడ, ఆగస్టు 13 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రూ. 1కోటి,31లక్షలు,19వెయిల,460రూపాయిలు.బంగారం:92గ్రాములు.వెండి,:9కిలోల,600మిలిగ్రాములు.ఈఓ కె .వినోద్ రెడ్డి ,ఏ ఈ ఓ లు పర్యవేక్షకులు ఆలయ సిబ్బంది తో పాటుగా ఏసీ కార్యాలయం పరిశీలకులు సత్యనారాయణ లతో శ్రీ శివ రామకృష్ణ భజన మండలి సేవా సమితి హుండీ లెక్కింపు లో పాల్గొన్నారు.ఎస్పీఎఫ్ సిబ్బంది భద్రత ఏర్పాట్లు చూసారు.

## చదువుకున్న పాఠశాల కి సౌండ్ సిస్టమ్ అందజేసిన ట్రాఫిక్ ఎస్ ఐ



**చందుర్తి ఆగస్టు 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
చందుర్తి : వేములవాడ ట్రాఫిక్ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న తూర్పటి శ్రీనివాస్ సొంత గ్రామమైన చందుర్తి మండలం రామారావు పల్లె లో తాను చదువుకున్న పాఠశాల కి వారి నాన్న "కీర్తి శేషులు" తూర్పటి లింగామయ్య జ్ఞాపకార్థం సౌండ్ సిస్టమ్ అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య బుద్దులు నేర్పిన గురువులను ఎప్పటికి మరువకూడదని పిల్లలకి చెప్పుకొచ్చారు,చదువుకున్న స్కూల్ కి వెళ్లి ప్రస్తుతం ఉన్న ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులను కలవటం చాలా సంతోషంగా ఉందన్నారు,విదేశాల్లో ఉన్న వాళ్ళు ముందుకు వచ్చి స్కూల్ అభివృద్ధి కి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టారు శ్రీనివాస్,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, మమత, రజిత, లాస్య పాల్గొన్నారు.

## ముంపు గ్రామాల కల్లు గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



**– ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి..**
**–జిల్లా ప్రధాన కార్యదర్శిబండకింది అరుణ్...**
**గజ్వేల్ ఆగస్ట్ 13 ,(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
**ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో**
సిద్దిపేట జిల్లా గీతన్నల చైతన్య యాత్ర. గజ్వేల్ పట్టణంలోని %=ద=% కాలని(మల్లన్న సాగర్ ముంపు గ్రామాలైన వేములఘట్, కిష్టాపూర్, ఎర్రవెల్లి, సింగారం,పల్లెపహాడ్,తదితర గ్రామాల్లో ఉన్న కల్లు గీత కార్మికులను ను ఆదుకోవాలని ఆయన డిమాండ్, మంగళవారం కేజీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లిపాటి కనక గౌడ్ అధ్యక్షతన జరిగిన. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిబండకింది అరుణ్,హాజరై మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ ఆగస్టు 2 న బొలగాని పుల్లయ్య 36 వ వర్థంతి నుండి 18న సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ప్రతి సంవత్సరం లాగానే అన్ని జిల్లాల్లో నిర్వహిస్తున్నమన్నారు.హర్రాజ్ మామ్లాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి సొసైటీలు ఏర్పాటు చేసుకోవడం, నౌకర్ నామా లాంటి చట్టాలను రద్దు చేయించడం. ఎక్స్ గ్రేషియా, చెట్ల పెంపకానికి భూమి, పెన్షన్ తదితర హక్కులు సాధించిన చరిత్ర కల్లు గీత కార్మిక సంఘానిది. దానికి నాయకత్వం వహించిన బొమ్మగాని ధర్మభిక్షం, యస్ ఆర్ దాట్ల, తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య, వర్దెల్లి బుచ్చి రాములు, పెరుమాళ్ళ జగన్నాథం, బొలగాని పుల్లయ్య ఘనగాని గౌరయ్య దూడల నరసయ్య అంబటి సత్యనారాయణ లాంటి ఎందరో అమరవీరులు ఉన్నారు. వారిని స్మరించుకుంటూ నేటి తరానికి వారి త్యాగాలను తెలుపుతున్నాం మరియు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు, సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా విన్నవిస్తాం. డిమాండ్స్ చేస్తూ వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి. సేఫ్టీ మోకులు వృత్తి చేసేవారందరికి ఉచితంగా ఇవ్వాలి. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పున ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలి.

# ఆల్వాల్ లో హైడ్రా యాక్షన్!



**ఆగస్టు 13( మన వార్త ప్రతినిధి):**హైడ్రా నుండి స్పెషల్ ఆఫీసర్స్ మంగళవారం శ్రీ సాయి సూర్య కాలనీ లోని ఓ పార్క్ స్థలం లో అక్రమంగా నిర్మించిన కట్టడని విజిట్ చేయడం జరిగింది వివరాల్లోకి వెళ్తే ఆల్వాల్ శ్రీ సాయి సూర్య కాలనీ అసోసియేషన్ లో సర్వే నెంబర్ 164 లో 1120 గజాల పార్కు స్థలాలు కలవు అందులో ఈస్ట్ 548 గజాలు వెస్ట్ 570 పార్క్ కి కేటాయించిగ వెస్ట్ పార్క్ లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని అందులో నుండి 235 గజాల ప్లాటును వేరే వారి మీద రిజిస్ట్రేషన్ చేసి దాని మీద అక్రమంగా పర్మిషన్ తీసుకొచ్చి 365 గజాల్లో గ్రౌండ్ ప్లేస్ త్రీ స్లాపులు వేశారు ఇదే విషయం పై కాలనీవాసులు హైడ్రాకు కాంప్లంట్ చేయగా వారు స్పందించి మంగళవారం కాలనీకి విజిట్ చేసి దీనిపై చర్యలు తీసుకొని దీనిని కూల్చివేయడానికి నోటీసులు పంపిస్తామని వారు తెలియజేశారు. అలాగే వెస్ట్ లో ఉన్న 548 గజాల పార్క్ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని కొందరు మార్కెట్లో అమ్మకానికి పెట్టడం జరుగుతుందని వెల్లడించారు. హైడ్రా ఆక్రమణదారులకు నోటీసులు పంపిస్తామని తెలియజేశారు. స్థానికులు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన సుమారు వందల కాలనీలలో రిజిస్ట్రేషన్ పార్కులు చేయడం వలన భావితరాలకు పిల్లలకు ఆడుకోవడానికి ఎలాంటి క్రీడా ప్రాంగణాలు లేకుండా జరిగే ప్రమాదం ఉంది కావున హైడ్రా కచ్చితంగా వీటి పైన కఠినంగా వ్యవహరించి వారిని అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి ఇకముందు ఎలాంటి కబ్జాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత కమిషనర్ తీసుకోవాలని స్థానికులు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి ఉప అధ్యక్షుడు కలచ్చు గారి రాజిరెడ్డి,మాజీ ప్రెసిడెంట్ సుబ్బారావు,రాఘవేందర్ రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నసిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా కార్యక్రమం...



**–సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది...**
**వేములవాడ, ఆగస్టు 13 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు, మరి పెండింగ్ కోడిగుడ్ల బిల్లులు, పెరిగిన వేతనాలు, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా సౌకర్యం, ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల వరకు బ్యాంకు రుణాలు, అలాగే వంట సామాగ్రి ప్రభుత్వం ఉచితంగా అందించాలి. కార్మికులకు ఆరోగ్య హెల్త్ కార్డులు, డ్రెస్ కోడ్, మరియు మధ్యాహ్న భోజన కార్మికులకు ఐదు లక్షల వరకు వైద్య సహాయ ఖర్చు, మరియు ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు మధ్యాహ్నం భోజన కార్మికులకు పదివేల రూపాయలు వేతనం ఇస్తామని చెప్పి వాగ్దానం ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీని విస్మరించకుండా వెంటనే కార్మికులకు రావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించి, అధికారులు వేధింపులు మానుకునే విధంగా తగు చర్యలు తీసుకొని ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టి, ధర్నా అనంతరం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమాటి ఎల్లారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి, కోడం రమణ, అలాగే మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్, మరి సిఐటి జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్, మరియు మధ్యాహ్న భోజన కార్మికులు బొంగోని అశోక్, నరసయ్య, యశోద రెడ్డి,బాబాయ్, నరసవ్వ, రాధా, లక్ష్మి, ఎల్లవా తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ బంద్ విజయవంతం..




**–బీజేపీ నాయకులు వినోద్ కుమార్...**
**గజ్వేల్ ఆగస్టు 13 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
(గజ్వేల్):– బంగ్లాదేశ్ లో హిందువులపై, హిందూ దేవాలయాలపై దాడికి నిరసనగా హిందూ ఐక్యవేదిక పిలుపుమేరకు గజ్వేల్ పట్టణ కేంద్రంలో వాణిజ్య, వ్యాపార, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ ను పాటించాయి, పట్టణంలో ప్రధాన వీధుల గుండా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాదయాత్రతో ర్యాలీ నిర్వహించారు, బంగ్లాదేశ్ లో ,హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని భారతదేశంలో కూడా హిందువులపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని వారు తెలిపారు, ఈ బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి హిందూ ఐక్యవేదిక నాయకులు గజ్వేల్ బిజెపి నాయకులు వినోద్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారు మహేష్, నాగులు, హైదవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన..



**జమ్మికుంట, ఆగస్టు 13( మన వార్త ప్రతినిధి):** మాదకద్రవ్యాల వాడకం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని పట్టణ సీఐ రవి అన్నారు.మాదకద్రవ్యాల నిర్మూలన పై జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల ప్రధానోపాధ్యయుడు ఆకుల సదానందం ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ సీఐ వరగ%శీ%టి రవి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగించడం వలన అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని, వాటి వినియోగం వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా గంజాయి లాంటి పదార్థాలను వినియోగించమని కోరినట్లయితే తిరస్కరించి, ఆ విషయాన్ని పోలీసులకు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం,ఉపాద్యాయులు రవీందర్ రెడ్డి,చంద్రశేర్,వెంకట్ రెడ్డి,శైలజా,త్రివేణి,జ్యోతి, ఉపాధ్యాయులు,విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అప్రమత్తతోనే డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాల అదుపు



**శంకరపట్నం,ఆగస్టు 13(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** కరీంనగర్ జిల్లాలో డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.విష జ్వరాలతోపాటు డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలు ప్రబలుతున్నాయని తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రావడం పరిపాటి అయినప్పటికీ ఈసారి మాత్రం అందుకు భిన్నంగా డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలు కూడా సోకుతున్నాయని,ఈ జ్వరాల బారినపడ్డ వారు జలుబు, జ్వరం,ఒళ్లు నొప్పులతో బాధపడుతుంటారని ఆయన తెలిపారు.డెంగ్యూతోపాటు వైరల్ ఫీవర్ లక్షణాలు కూడా ఒకేలా ఉండడంతో సాధారణ జ్వరం అయినా ప్రజల్లో తీవ్ర ఆందోళన చెందుతున్నారని, డెంగ్యూ జ్వరం సోకినా సాధారణ జ్వరమేనని నిర్లక్ష్యం చేయడం కూడా తగదని ఆయన పేర్కొన్నారు.డెంగ్యూ జ్వరాల కారణంగా చాలా మందిలో ప్లేట్లెట్లు పడిపోయే అవకాశం ఉందన్నారు. లక్షణాలను గుర్తించి వెంటనే ఆస్పత్రులను ఆశ్రయించాలని ఆయన సూచించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలతోపాటు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు సిద్ధంగా ఉన్నాయని, వైద్యులు, వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విష జ్వరాలు, డెంగ్యూటైఫాయిట్ వంటి జ్వరాలు అదుపు కోసం రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నదని, యుద్ధప్రాతిపదికన ప్రభుత్వ ఆస్పత్రులకు మందులు సరఫరా చేస్తున్నదని తెలిపారు. జ్వరాల బారినపడ్డ వారు సకాలంలో చికిత్స పొందితే డెంగ్యూ సులువుగా నయమవుతుందని ఆయన పేర్కొన్నారు.డెంగ్యూ రోగులు ప్లేట్లెట్లు,బీపీ తగ్గకుండా చూసుకోవాలని,జ్వరం తగ్గినా ప్లేట్లెట్లు తగ్గకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు.

# డబ్ల్యూపీఎల్ సూపర్ సక్సెస్ అయ్యాయి...




**మన వార్త** అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) తరహాలోనే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ఆటగాళ్లతో ఓ లీగ్ నిర్వహించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే ఈ విషయంపై కొంతమంది మాజీ క్రికెటర్ల నుంచి బీసీసీఐ అధికారులతో మాట్లాడినట్లు సమాచారం. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న లెజెండ్స్ క్రికెట్ టోర్నీలకు మంచి ఆదరణ లభిస్తోంది. అలనాటి ఆటగాళ్లు మళ్లీ బ్యాట్, బంతి పట్టి తమ ఆటతో అలరిస్తుంటే ఫ్యాన్స్ తెగ ఎంజాయ్ చేస్తున్నారు.భారత్ వేదికగా జరిగిన వరల్డ్ రోడ్ సెఫ్టీ సిరీస్ సూపర్ సక్సెస్ అయ్యింది. ఆ తర్వాత లెజెండ్స్ లీగ్ క్రికెట్, వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2024 పేరిట జరిగిన టోర్నీలకు కూడా ప్రేక్షకాదరణ లభించింది. ఈ క్రమంలోనే కొంతమంది మాజీ క్రికెటర్లు బీసీసీఐ సెక్రటరీ జైషాను సంప్రదించి ఐపీఎల్ తరహాలో లెజెండ్స్ క్రికెట్ నిర్వహించాలని కోరినట్లు సమాచారం.ఇప్పటికే బీసీసీఐ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐపీఎల్, డబ్ల్యూపీఎల్ సూపర్ సక్సెస్ అయ్యాయి. లెజెండ్స్ లీగ్‌ను కూడా సిటీ బేస్డ్ ఫ్రాంచైజీలతో నిర్వహిస్తేనే బాగుంటుందని సదరు మాజీ ప్లేయర్లు జైషాకు సూచించారట. లెజెండ్స్ లీగ్ నిర్వహణకు సంబంధించి తమకు ప్రపోజల్ వచ్చిన మాట వాస్తవమని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపారు.ఐపీఎల్ తరహాలో లెజెండ్స్ టీ20 లీగ్ నిర్వహించాలని మాజీ క్రికెటర్లు విజ్ఞప్తి చేశారు. వారి విన్నపాన్ని పరిగణలోకి తీసుకున్నాం. లెజెండ్స్ లీగ్ నిర్వహణపై సమాలోచనలు చేస్తున్నాం. ప్రస్తుతం ప్రపోజల్ స్టేజ్‌లోనే ఉంది.'అని సదరు అధికారి చెప్పారు.అయితే ఈ ఏడాది నిర్వహించే అవకాశాలు అయితే కనిపించడం లేదు. ఐపీఎల్ 2025 మెగా వేలం నిర్వహణపై ఫోకస్ పెట్టిన బీసీసీఐకి తగిన సమయం లేదు. ఈ క్రమంలోనే వచ్చే ఏడాది లెజెండ్స్ లీగ్ నిర్వహణ గురించి ఆలోచించే అవకాశం ఉందని మరో అధికారి అన్నాడు.

# మన తెలంగాణ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్




**కరీంనగర్ ఆగస్టు 13 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** కరీంనగర్ -మన తెలంగాణ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ వ్యవస్థాపకులు, కొమ్మ శ్రీనివాస్ 2019 లో ప్రభుత్వ ఆమోదిత రిజిస్ట్రేషన్ చేపించి నేటికి 5 సంవత్సరాలు ఈ సందర్భంగా కొమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ సంస్థ ఆగష్టు 15 లో హర్ ఘర్ తిరంగా లో భాగంగా స్వచ్ఛంద కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలలో మన వంతుగా హరితహారం, క్లీన్ అండ్ గ్రీన్ లో పాల్గొంటూ వృద్ధాశ్రమంలో అనాధలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ,పేద బడి పిల్లలకు పుస్తకాలు పెన్నులు మన అసోసియేషన్ తరపున సహాయ సహకారాలు అందిస్తున్న %మీవీదీూా% సంస్థ రాష్ట్ర స్థాయిలో కేవలం ముగ్గురి ద్వారా ఏర్పడిన ఈ సంస్థ , నేటికీ రాష్ట్రస్థాయిలో 350 పైన సభ్యులు అసోసియేషన్ లో సభ్యత్వం పొందడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ అసోసియేషన్ నిబంధనలకు కట్టుబడి వధూవరుల తల్లిదండ్రులతో కానీ మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులతో విధి విధానాలతో లీగల్ అడ్వైజర్ హైదరాబాద్ గారి సలహాలతో నడుస్తున్న అసోసియేషన్, నూతన సభ్యులు అయితేనేమి పూర్వ సభ్యులు అయితేనేమి మన అసోసియేషన్ సభ్యత్వం పొందిన వారికి ఆపద సంపదలో మేము అండగా ఉంటామని ప్రతి ఒక సభ్యునికి తెలియజేస్తున్నాము. ప్రతి సంవత్సరము 15 ఆగస్టు మరియు 26%ష్ట్ర% జనవరి పండుగలు ఘనంగా జరుపుకుంటున్నాము. కావున అసోసియేషన్ లో ఉన్న సభ్యులందరూ 15వ తారీఖు ఉదయం 8:30 గంటల సమయంలో కరీంనగర్ లోని రాష్ట్ర కార్యాలయంలో జెండా ఎగరావేసే సమయానికి వచ్చి జెండా కార్యక్రమంలో పాల్గొనాలని పేరుపేరు మీ అందరికీ తెలియజేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర చైర్మన్, మెల్ల శ్రీనివాస్ వైస్ చైర్మన్, శీలం శ్రీనివాస్ రావు రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ పాల్గొన్నారు.

# పత్తి వరి సాగులో మెలుకువలపై రైతులకు అవగాహన..




**జమ్మికుంట, ఆగస్టు 13( మన వార్త ప్రతినిధి):**
పత్తి వరి సాగులో మెలుకువలపై కే వికే లో రైతులకు అవగాహన కల్పించారు.
జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో కృషి జగరణ్ ఆధ్వర్యంలో పత్తి వరి సాగులో మేలుకువలపై శాస్త్ర వేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్ర వేత్తలు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వరి పత్తి పంట సాగు విధానం పోషక కలుపు పద్ధతి గురించి,పంటకు యూరియా ఏ మోతాదులో ఎప్పుడు ఎలా వేయాలని రైతులకు అవగాహన కల్పించారు. వరి పత్తి పంటలలో ప్రస్తుత వాతావరణం అనుసరించి ఎటువంటి సేద్య రక్షణ చర్యలు తీసుకోవాలో వివరించారు. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో అధికంగా పురుగు మందులు వాడటం వల్ల భూసారాన్ని తగ్గించడంతోపాటు వాతావరణ కాలుష్యం అవుతుంది అలాగే అటువంటి ఆహారాలు తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు అధికమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమములో శాస్త్రవేత్తలు సుబ్ర సుమన్ మొహంతి, డాక్టర్ వెంకటేశ్వరరావు ,డి శ్రీనివాసరెడ్డి, విజయ్, వేణుగోపాల్, ప్రశాంతి మహేష్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ...

–ప్రజల్లో జాతీయ భావం పెంపొందించడమే లక్ష్యం...
–బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు...



**జమ్మికుంట, ఆగష్టు13( మన వార్త ప్రతినిధి )** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో జాతీయ వాదులు జాతీయ జెండాలను పట్టుకొని జమ్మికుంట పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో జాతీయ వాదులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం గర్వకారణంగా వుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయని సంతోషించారు. దేశ స్వాతంత్రం కోసం ఆనాటి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అశువులు బాసిన ప్రతి ఒక్కరిని స్మరించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని గుర్తు చేశారు. ఈరోజు మనం స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామంటే దానికి ఆనాడు స్వాతంత్రం కోసం పోరాడి అమరులైన మహనీయులే కారణమని ఉద్ఘాటించారు. ప్రతి ఒక్కరూ స్వాతంత్రం కోసం అమరులైన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని సంపత్ రావు పిలుపునిచ్చారు. ఆగస్టు 15వ తేదీ రోజున ప్రతి ఒక్కరూ ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేసి జాతీయ భావాన్ని వ్యక్త పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి సంపత్ రావు,శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్, ఆకుల రాజేందర్,కోరే రవి, దొంతుల రాజ్ కుమార్, పల్లపు రవి,రాజేష్ ఠాకూర్,కొలకాని రాజు, అప్ప మధు, మోతే స్వామి,తుడి రవిచంద్ర రెడ్డి, కైలాష్ కోటి గణేష్, కొమ్ము అశోక్, బచ్చు శివ, గిరవేని విజేందర్, గండికోట సమ్మయ్య, రాకేష్ ఠాకూర్, కోండ్లే నగేష్ ,బూరుగుపల్లి రాము, గర్రపల్లి నిరుపారాణి, రాచపల్లి ప్రశాంత్, శనిగరపు రవి,గుర్రం పరశురాం, మేకల సుధాకర్ రెడ్డి, ఎనగనమండల రామస్వామి, దేవులపల్లి నవీన్, ఎండి రజియ, కేసస్వరూప, శ్రీవర్తి ప్రవీణ్, నాగపురి విజయ్,అన్నమయ్య, ఆవంచ వెంకటేష్, దారా కృష్ణ, బద్రి , ముకుంద సుధాకర్, అప్పల రవీందర్, ఆకుల పోచయ్య, తాళ్ల పెల్లి తిరుపతి, కుమారస్వామి,శ్రీవర్తి అఖిల్, యంసాని సమ్మయ్య, సిరియాల విజయ్, మాడిషెట్టి శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు

